రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి

సినిమాస్కోప్ వర్ణచిత్రం



శ్రీమద్విరాటపర్వము

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: యన్.టి.రామారావు

తారాగణం

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న

డాక్టరు యన్. టి. రామారావు B. A.

(పంచపాత్రాభినయం)

సత్యనారాయణ

(ద్విపాత్రాభినయం)

ప్రభాకరరెడ్డి	విజయకృష్ణ
బోసుబాబు	ముక్కామల
మాడా	రాజనాల
ధూళిపాళ	మిక్కిలినేని
శ్రీహరి	యస్. బాలకృష్ణ

శ్రీమతి వాణిశ్రీ

విజయలలిత		ప్రభ
పుష్పలత	ఛాయాదేవి	భవాని

కథా సంగ్రహము

మాయజ్యూత నిర్ణయప్రకారము పంద్రెండేండ్లు అరణ్య వాసము పూర్తిచేశారు పాండునందనలు. ఆత్మబంధువైన శ్రీకృష్ణపరమాత్మను అర్థించారు "మిగిలిన ఒకఏడు అజ్ఞాత వాసము ఎక్కడ ఎలా గడుపవలెనని"! "రానున్న కురు మహా సంగ్రామము దృష్ట్యా విరాటరాజుతో వియ్యమందడం, కీచకుని సంహరించడం" తప్పదని హెచ్చరించాడు శ్రీకృష్ణుడు. తత్ప్రకారమే విధివంచితులైన పాండవులు మారువేషాలతో విరటుని కొలువున ప్రవేశించారు. ద్రౌపది సైరంధ్రి వృత్తితో, మాలినీ నామంతో విరటుని పట్టపు దేవేరి సుదేష్ణా దేవికి పనికత్తెగా జీవితం గడప ప్రారంభించారు.

విజయయాత్రకు వెళ్ళిన కేకయ సార్వభౌముడు కీచకుడు విజయుడై మరలి వచ్చాడు. అతి సనిసితమైన, చురుకైన దృష్టి గలిగిన కీచకునికి అజ్ఞాతపాండవుల ఉనికిగాని, కొలువుగాని నచ్చలేదు. కడు జాగరూకతతో వుండవలసినదని తన సోదరి సుదేష్ణాదేవిని హెచ్చరించాడు తనకు హితుడు, సన్నిహితుడైన సుయోధన సార్వభౌముని కుమారుడు లక్ష్మణ కుమారునితో తన మేనకోడలు ఉత్తర వివాహము నిశ్చయించాడు. ఇది విన్న పాండవులు విరటునితో తన వియ్యమంది ఉత్తరను తమ కుమారుడు అభిమన్యుతో వివాహము గావించు ప్రయత్నము విఫలమైందన్న భయంతో భీమ పుత్రుడైన ఘటోత్కచుని మనస్సులో తలచుకున్నారు. తలచినదే తడవుగా తండ్రులముందుకు వచ్చి, వినమృడై ఆజ్ఞాబద్ధుడైన ఘటోత్కచుడు తన మాయాజాలమంతా వినియోగించాడు. పెళ్ళి భగ్నం కావించాడు! ఉత్తరను మాయంచేశాడు. మాయా ఉత్తర రూపంలో తంతు నడిపాడు. తన సమక్షంలోనే అంత

పరాభవం జరిగినందుకు, తన ప్రయత్నం వృధా అయినందుకు కీచకుడు ఉగ్రుడై దానికి కారణం వెతక ప్రారంభించాడు.

కంకుభట్టు ధర్మరాజనీ, వలలుడు భీముడని, సైరంధ్రి మాలినిపాంచాలియని అలవోకగా గుర్తించగలిగాడు. ఊర్వశీ శాపగ్రస్తుడైన అర్జునుడు బృహన్నలగా వుండు విధానము మాత్రము అతనికి స్ఫురించక పోయినది. ఎటులైననూ తన మేనకోడలు మాయమైన విధానము, మర్మము తెలుసుకొనెద నని అక్కగారికి నచ్చజెప్పి, మాలినిని తనమందిరానికి పంప మన్నాడు మధిర తెమ్మన్న నెపంతో సుధేష్ణాదేవి మాలినిని తన తమ్ముని మందిరమునకు అనిపినది. 'ద్రౌపదీ' యన్న పిలుపుతో ఆమె దిగ్భ్రాంతురాలైనది. గుట్టు తెలిసి వెలికివచ్చిన కీచకుడు తన మేనకోడలి అంతర్థాన రహస్యము చెప్పమని బలవంత పరచినాడు, వెంటబడినాడు. తమ గుట్టురట్టయిన దన్న భయముతో, అజ్ఞాతవాస వ్రతభంగమైనదన్న వెఱపుతో తిరిగి అరణ్యాజ్ఞాత వాసములు చేయవలసి వచ్చునేమో నన్న దిగులుతో. తమ రహస్య మెఱిగిన కీచకుని మట్టుపెట్ట సంకల్పించారు పాండవులు, పాంచాలిని ప్రయోగించారు, సంకేతిక స్థలమునకు కీచకుని రప్పించారు. కీచకుని సంహరించారు. దీనితో తమదారికి అడ్డుతొలగి నిర్విఘ్నముగా అజ్ఞాతవాసము ముగించి, శ్రీకృష్ణ పరమాత్మ దివ్యమంగళాశీస్సులతో ఉత్తరాభిమన్యుల వివాహము జరిపించారు.

కధ సుఖాంతమైనది. శుభాంతమైనది.

-: శుభం :-

పాటలు - పద్యములు

రచన :
వేటూరి

1

పాడినవారు :
వాణీజయరాం

ఆమె : రమ్మని పిలిచిందిరా ఊర్వశి
రాగ సుధార్ణవ రాకాశశి
స్వప్నలోకాలకు - స్వర్గభోగాలకు
సరస సౌందర్య - రస సౌందర్య
అప్సరస సౌందర్య లీలా విలాసాలకు ॥ రమ్మని ॥

అగ్ని నేత్రుని నొప్పించి - అగ్నిహోత్రుని మెప్పించి
అరెరే పాసుపత గాండీవాలే పొందినావురా
వివాత కవచుని నిర్జించి, నీ తండ్రి అమరేంద్రునే మించినావురా
దివిలో విజయ దుందుభులు మ్రోగించినావురా
పాసుపత ధీర...గాండీవధార...జగదేక వీర...భళిరే
ఓ భారత వీర...రా...రా... ॥ రమ్మని ॥

అన్నన్న వినుగాంచి...పరవశించి పాంచాలి
మీ ఐదుగురి ముత్తైదువై మురిసెనంట
మగసిరి యదగాంచి మొగలి పొదగా మెంచి
తలయూచి విను జేరే తరుణి ఉలూచి
మగరూపునవున్న మగువ నీ మగటిమి మై సోకినంత
మగపాలి పోయెనట ఆ చిత్రాంగద

నీ ఎత్తులకు - బావ చిత్తులకు
చిత్తైన చెలువ సుభద్రమ్మ - చెప్పనే...అన్నకు చెప్పకనే
అవ్వ లేచొచ్చెనంట - నీతో లేచొచ్చెనంట
మయూరే - భళా - భళారే
అర్జున - ఫల్గుణ - పార్థ - కిరీటి - శ్వేతవాహనా
మదమతీ మోహనా - రా రా రా... ॥ రమ్మని ॥

రచన: వేటూరి

2

పాడినవారు: బాలమురళీకృష్ణ

అతడు: జీవితమే కృష్ణసంగీతము
సరిసరి నటనలు - స్వర మధురిమలు
అంతరంగాన ఊగే - రసతరంగాల తేలే
యమునా - నదీ - లహరీకా - నాట్యగీతము ॥జీవితమే॥

నయని పట్టింది కరిలేగ దూడ
కాళిందిలో కేళిగా పాము తలనాడ
గోకుల మదిచూడ - గోప బాలకులాడ
అది విన్న యిల్లాలు...యశోదమ్మ అల్లాడ
ఆనంద తాండవమాడిన, ఆ నందనుని
శ్రీ పాదయుగళ శ్రీ పారిజాత సుమదళాళ
పరిమళాల - పరవశించే...... ॥జీవితమే॥

వెన్నల రుచికన్న మన్నుల రుచి మిన్న
అన్నన్నా ఇది ఏమి అల్లరిరా అన్న
తెరచిన తన నోట తెరచి చూచిన కంట
ఈ యేడు భువనాలు కనిపించెనంట
ఆబాల గోపాల మదికవి...ఆబాల గోపాల దేవుని
పదములాను కథలు విన్న...యదలుపొంగి యమునపలెన
॥జీవితమే॥

రచన :
వేటూరి

3

పాడినవారు :
బాలమురళీకృష్ణ

ఆడవే హంసగమనా
నటన మాడవే ఇందువదనా
మానస లాలస మధురస నటనా
నరనారాయణా...నవరస ఘటన... ॥ఆడవే॥

చరణ మందార చలిత మంజీర
మధుప నిస్వనముతో...అచ్చరలకైనా
మచ్చరము గల్గు అచ్చతెలుగు కృతులతో
అభినవ కృతులతో...... ॥ఆడవే॥

పారావతాల కల కూజితాల
శృంగార మధురిమలతో
జలద నాదాల జతులుగా
జలదరించు భంగిమలతో
నీ అభినయాన, ఈ అఖిల జగము
ఓలలాడగా...ఉయ్యాలలూగగా... ॥ఆడవే॥

నృత్యము కదలాడు సాహిత్యము
నాట్యము కనుపించు సంగీతము
అనుభవాన రసవేదము
అననుభూత కలనాదము
ఇహిం నృత్యావసానే
నటరాజరాజ వినాద ఢక్కాంనవపంచ వాయమ్
నటరాజ హస్తఢమరు కార్ధదీస్పుట
వాఙ్మయాక్షర దీపము —
ఈ జ్ఞాత గురువు అజ్ఞాత విజయుడై
ఆనంద మొందగా...నిన్నాశీర్వదించగా... ॥ఆడవే॥

రచన :
డా॥ సి. నారాయణరెడ్డి

4

పాడినవారు
యస్. జానకి

ఆమె : నీరాజనం.. జయ నీరాజనం
మీ వీరానికే మా కైవారం
మామా మేనమామా
ఓ కేకయ సార్వభౌమా......
ఏమి రాజస మూర్తిమీది
ఏమేమి తాపస దీప్తి మీది
మీ పేరు వినగానే - మీ అడుగు పడగానే
ఉరక లిడును తత్తరలు కలిగి కేసరులైనా
అదరిపడును మస్తకము లదరి దిక్కరులైనా... ॥నీరాజనం॥
రారాజుకే సైసై దోడువై
తారారాజుకే అందని రేడవై
మత్స్యదేశ కవచంబువై...మహీసాధ మకుటంబువై
గీయమాన బిరుదమ్ము ధరించిన సింహబలా
జేగీయమాన విర్విక్రమ పరాక్రమ రమూజ్వలా...॥నీరాజనం॥

రచన.
డా॥ సి. నారాయణరెడ్డి

5

పాడినవారు
యస్. జానకి, రమేష్

ఆమె : ముద్దిస్తే మురిపింత, చిటికేస్తే చిగురింత
ఏనాడు తెలియని ఈ వింత, ఈనాడు కలిగిన బులిపింత

అతడు: ముద్దిస్తే మురిపింత, చిటికేస్తే చిగురింత
ఈనాడు యీ తీపి మరికొంత, కావాలి కావాలి చెరికొంత

॥ముద్దిస్తే॥

అతడు: ఆడ మొగతోరుగని వాణ్ణి...ఆరూ పదేళ్ళవాణ్ణి
మాపు చాటున పెరిగేవాణ్ణి, ప్రేమపాఠం నేర్వనివాణ్ణి
రప్పించుకున్నావు చిరుదానా, శ్రీ చుట్టించుకున్నావు
ఈ ముహూర్తాన

ఆమె : నీ అయ్య చేష్టలు తెలుసు...మామయ్య లీలలు తెలుసు
అందులో వీసమైన అబ్బకుండునా...అది అంతో ఇంతో
రసికత అంటకుండునా ?
రప్పించుకున్నావు పసివాడా...చుక్క పెట్టించుకున్నాను శుభవేళ
॥ముద్దిస్తే॥

అతడు: శ్రీ చుట్టగానే - దొరికింది తుదిమెట్టు
చుక్క పెట్టగానే - తెలిసింది లోగుట్టు
ఊరికే పోయెనా తొలిపాఠం...ముద్దుతో తీరెనా బులపాఠం

ఆమె : ఈ పలుకు కోసమే...నా కలవరింత
ముదుపుగా దాచాను మొలకవలపంత...

రచన :
డా॥ సి. నారాయణరెడ్డి

6

పాడినవారు
యస్. జానకి,
యస్. పి. బాలసుబ్రమణ్యం

అతడు : హై వలచి వచ్చిన దానవే
పిలిచి ఇచ్చిన దానవే...ఏమే సొగసరి
నీకు నేనే సరి...నాకు నీవే సరి ...
ఓసి పున్నమి వెన్నెలా - బోసి పోయావెందుకే

హాయిరీ మల్లె పందిరీ...వాడిపోయా వెందుకే
ఆహో పిల్లతెమ్మెరా...ఆగిపోయా వెందుకే
వాగే రాచిలకలాలా...మూగపోయా వెందుకే -

అతడు; చెలిమోము చిన్నబోయిందనా
చిరునవ్వు చెన్ను తరిగిందనా
జిలుగూ వయ్యెద తుళ్ళి పడలేదనా
పలుకే పెదవి దాటి రాలేదనా

ఆమె నీకు నేనే సరి...నాకు నీవే సరి ...

అతడు: కోటిక్కోటి స్వర్గ సుఖాలూ...కొత్తగ కొల్లగొట్టనీ వెచ్చని కౌంగు నీడలో

ఆమె : ఇలాంటి తేనె తీయదనాల మత్తుగ చూరలాడనీ ముద్దుల మొదటి ముద్రలో

అతడు; పరచిన వెన్నెలనే పానుపు చేసీ

ఆమె ; పొంగే వయసునే పూలుగ వేసీ

అతడు: పగలెరుగక - జగమెరుగక _ పగకౌగిలి బిగివదలక

ఆమె : ఒరిగి ఒరిగి కరిగి కరిగి పోదామా

ఇద్దరు : నీకు నేనే సరి...నాకు నీవే సరి...

ఘటోత్కచ ; సరి సరి సరి సరి సరి
మీకు మీరే సరి...మాకు మేమే సరి
అయ్...మీకు మీరే సరి...మాకు మేమే సరి
ఇది ఇంతటితో సరి .....

రచన :
డా॥ పి. నారాయణ రెడ్డి

7

పాడినవారు
పి. సుశీల
యస్. పి. బాలసుబ్రమణ్యం

ఆమె : మనసాయెనా...మతిపోయెనా

అతడు: ఎవరికి ?

ఆమె : ఓ మదనా...మదనా
మరి మరి ఉడికించ తగునా...... ॥మనసాయెనా॥

అతడు: ఎప్పుడు మనసవుతుందో
అప్పుడు మతిపోతుంది
ఎప్పుడు మతిపోతుందో
అప్పుడే కథ మొదలవుతుంది ॥మనసాయెనా॥

ఆమె : పగలేమో సూర్యుడుంటాడని
రేయైతే చంద్రుడొస్తాడని
తోటయితే తుమ్మెదల రొదలుంటాయని
దిగులుపడే చెలిగుండె గుబులుగని
ఓ మదనా - మదనా - మరి మరి ఉడికించ తగునా

అతడు: సూర్యుడుంటే ఏమి...పైట చాటు కాదా ?
చంద్రుడొస్తే ఏమి...పూలమాటు లేదా ?
ఝుమ్మని తుమ్మెదలుంటే - తారమ్మని అర్థంకాదా ?
మదికాంక్ష - మనసుంటే మార్గమే లేదా ? ॥మనసాయెనా॥

ఆమె : కన్నె వయసేమో కాకున్నా

అతడు: పెళాష్

ఆమె : అంకెకు పతులేమో ఐదుగురున్నా

అతడు: అంతేనా

ఆమె : తీరనిదేదో ఆకలి పెరుగుతుంటే
మరిగే కోరిక మారాము చేస్తుంటే...

అతడు: దోరపండిన వయసులకే రుచులు మెండుకాదా
అంకె పెరిగినకొద్దీ - అనుభవం అధికం కాదా
మరిగే కోరిక వుంటే - మరి మరి మధురంకాదా
గుండె గుట్టు ముడి విప్పందే...గూటికి పోనిస్తానా
ఔనా...అంతేనా... ॥మనసాయెనా॥

పద్యములు :

రచన :　　　　　　　　　　　　　　　　　పాడినవారు
　　　　　　　　　　　　　　　　　యస్. పి. బాలసుబ్రమణ్యం

అతడు: మగసిరిగలవాడు మతిమంతుడు
మీసలపైన లాసపుం బొగలెగ జిమ్మువాడు
నవమోహనరూపుడు కన్నుసన్నలన్
జగముల నెల్ల ద్రిప్పగల సాహసవంతుడు
శౌర్యవంతుడు ఈ మగువకు భర్తగానవును
ఓ మగపంతులమ్మా మా మరదౌను హాళా, బృహన్నళా...

రచన :　　　　　　　　　　　　　　　　　పాడినవారు
కొండవీటి వెంకటకవి　　　　　　　　　　యస్. పి. బాలసుబ్రమణ్యం

అతడు: నీటిలో నెట్టించి కూటిలో విషమిచ్చి
విప్పులో పడదోయు నీచులారా
నడిరేయి నిదురలో బడిరని లక్కయిల్ మంటబెట్టిన కొండి
గుంటలారా
మాను సాయమ్ముతో, మామ జూదమ్ముతో
మా తండ్రుల జయించు మలపలారా
బలవంతముగ నిండుకొలువులో మా తల్లికోకలూడ్చిన
ముండ కొడుకులారా... ఒరేయ్
నాన్నలు ప్రతిజ్ఞలే చేయకున్న యెడల
పంబవాయింపడే హిడింబా సుతుండు
గాలి మనుమండు... రాక్షస గణ విభుండు
పంబ వాయింపడే బ్రతికిపోతిరి పొండిరా పందలారా!

రచన :

కొండపేటి వెంకటకవి

పాడినవారు :

పి. సుశీల

ఆమె : నమస్సవిత్రే జగదేక చక్షుషే
జగత్ప్రసూతి స్థితి నాశ హేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మ ధారిణే
విరించి నారాయణా... శంకరాత్మనే

రచన :

పాడినవారు :

యస్. పి. బాలసుబ్రమణ్యం

అతడు: భీష్మ ద్రోణ కృపాది ధన్వి నికరా భీలంబు
దుర్యోధన గ్రీష్మాదిత్య పటుప్రతాప విసరా కీర్ణంబు
శస్త్రాస్త్రజా లోష్మసాంద్ర చతుర్విజోజ్జ్వల జ్వాలాత్యుగ్రంబు
హాళా, బృహన్నళా, ఉదగ్ర ధ్వజార్చిష్మత్వా కలితంబు
సైన్యమిదియె... జేరంగ శక్యుండనే__

సాంకేతిక నిపుణులు

నిర్మాత, దర్శకుడు, కథ, స్క్రీన్ ప్లే	:	యన్. టి. రామారావు
మాటలు	:	కొండవీటి వెంకట కవి
పాటలు	:	డా॥ సి. నారాయణరెడ్డి
సంగీతం	:	యస్. దక్షిణామూర్తి
గాయకులు	:	సుశీల, బాలసుబ్రహ్మణ్యం, బాలమురళీకృష్ణ, జానకి, రమేష్
కళ	:	కె. నాగేశ్వరరావు
ఛాయాగ్రహణం	:	యం. ఏ. రమేష్
ఎడిటర్	:	కె. బాబూరావు
శబ్దగ్రహణం	:	విమలన్, పి. వి. కోటేశ్వరరావు
నృత్యం	:	వెంపటి సత్యం
ప్రొడక్షన్ కంట్రోలర్	:	యన్. హరికృష్ణ
స్టూడియో	:	రామకృష్ణ సినీస్టూడియోస్
లేబరేటరీ	:	ప్రసాద్ కలర్ లేబరేటరీ

డిస్ట్రిబ్యూటర్సు

ఆంధ్ర	:	విజయా పిక్చర్సు
నైజాం	:	శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్సు

శ్రీ గాయత్రి ప్రెస్, విజయవాడ-11 ఫోన్ : 77064

